నోటిఫికేషన్స్

ప్రవేశాలు

టీఎస్ ఎంసెట్-2023

తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ మెడికల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎంసెట్)-2023 నోటిఫికేషన్ విడుదలయింది.
1. బీఈ, బీటెక్/ బీటెక్ (బయో-టెక్నాలజీ)/ బీటెక్ (డెయిరీ టెక్నాలజీ)/ బీటెక్ (అగ్రికల్చర్ ఇంజినీరింగ్)/ బీఫార్మసీ/ బీటెక్(ఫుడ్ టెక్నాలజీ)/ బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్/ బీఎస్సీ(ఆనర్స్) హార్టికల్చర్/ బీఎస్సీ(ఫారెస్ట్రీ)/ బీవీఎస్సీ అండ్ ఏహెచ్/ బీఎఫ్ఎస్సీ. 2. ఫార్మ్-డి. 3. బీఎస్సీ (నర్సింగ్).
అర్హత: ఇంటర్మీడియట్(ఎంపీసీ/ బైపీసీ)లో ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు తప్పనిసరి. బీఎస్సీ నర్సింగ్‌కు ఎంసెట్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్ష రాయాల్సి ఉంటుంది.
పరీక్ష కేంద్రాలు: తెలంగాణలో 16 పరీక్షా జోన్లు ఏర్పాటు చేశారు. ఏపీలో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు నగరాల్లో.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.900 (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.500). రెండు స్ట్రీమ్‌లకు రూ.1,800 (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.1000).
ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ: మార్చి 3- ఏప్రిల్ 10 వరకు
ఎంసెట్: మే 7, 8, 9 తేదీల్లో ఇంజినీరింగ్; 10, 11 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ **వెబ్‌సైట్:** https://eamcet.tsche.ac.in/

టీఎస్ పీజీఈసెట్ - 2023

తెలంగాణ స్టేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీఈసెట్)-2023 నోటిఫికేషన్ విడుదలయింది.
కోర్సులు: ఫుల్ టైం ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్.
అర్హత: కోర్సును అనుసరించి బీఈ, బీటెక్, బీఫార్మసీ.
పరీక్ష ప్రాంతీయ కేంద్రాలు: హైదరాబాద్, వరంగల్.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.1100 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.600).
పరీక్ష: కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ) విధానంలో జరుగుతుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ: మార్చి 3 నుంచి ఏప్రిల్ 30 వరకు
19 సబ్జెక్టులకు పరీక్షలు: మే 29 నుంచి జూన్ 1 వరకు
వెబ్‌సైట్: https://pgecet.tsche.ac.in/

అప్రెంటిస్

డీఆర్‌డీవో-జీఆర్‌టీఈ, బెంగళూరులో ..

డీఆర్‌డీవోకు చెందిన బెంగళూరులోని గ్యాస్ టర్బైన్ రిసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ 150 అప్రెంటిస్‌షిప్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీలు- ఇంజినీరింగ్ (బీఈ, బీటెక్): 75
2. గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీలు- నాన్ ఇంజినీరింగ్ (బీకాం/ బీఎస్సీ/ బీఏ/ బీబీఎస్, బీబీఏ): 30
3. డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీలు: 20 4. ఐటీఐ అప్రెంటిస్ ట్రైనీలు: 25
అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీఈ, బీటెక్.
వయసు: 18 నుంచి 27 సంవత్సరాల మధ్య.
స్టైపెండ్: నెలకు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు రూ.9000; డిప్లొమా అప్రెంటిస్‌కు రూ.8000; ఐటీఐ అప్రెంటిస్‌కు రూ.7000.
ఎంపిక: అకడమిక్ మెరిట్, రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 16-03-2023.
ఇంటర్వ్యూ/ రాత పరీక్షకు ఎంపికైన అభ్యర్థుల జాబితా వెల్లడి: 06-04-2023.
వెబ్‌సైట్: https://rac.gov.in/index.php?lang=en&id=0

యంత్ర ఇండియా లిమిటెడ్‌లో 5,395 ఖాళీలు

భారత రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని నాగ్‌పుర్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న యంత్ర ఇండియా లిమిటెడ్ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని ఆర్డ్‌నెన్స్, ఆర్డ్‌నెన్స్ ఎక్విప్‌మెంట్ ఫ్యాక్టరీల్లో 57వ బ్యాచ్ ట్రేడ్ అప్రెంటిస్ శిక్షణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. ఐటీఐ, నాన్ ఐటీఐ అభ్యర్థులకు సంబంధించి మొత్తం 5,395 ఖాళీలున్నాయి. మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో 438 ఖాళీలు ఉన్నాయి. విద్యార్హతలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఎటువంటి రాత పరీక్ష, ఇంటర్వ్యూ లేదు.
ట్రేడ్ అప్రెంటిస్: 5,395 ఖాళీలు (ఐటీఐకి సంబంధించి 3508; నాన్ ఐటీఐకి సంబంధించి 1887)
ట్రేడులు: మెషినిస్ట్, ఫిట్టర్, టర్నర్, వెల్డర్, పెయింటర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, మేసన్, ఎలక్ట్రోప్లేటర్, మెకానిక్, ఫౌండ్రీమ్యాన్, బాయిలర్ అటెండెంట్, అటెండెంట్ ఆపరేటర్ కెమికల్ ప్లాంట్ తదితరాలు.
అర్హత: ఐటీఐ కేటగిరీకి సంబంధించి అభ్యర్థులు 50% మార్కులతో పదో తరగతి లేదా తత్సమానం; నాన్-ఐటీఐ కేటగిరీకికి సంబంధించిన అభ్యర్థులు 50% మార్కులతో పదో తరగతి, సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ.
వయసు: 28.03.2023 నాటికి 15- 24 సంవత్సరాల మధ్య. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు.
స్టైపెండ్: నెలకు నాన్-ఐటీఐలకు రూ.6000; ఐటీఐలకు రూ.7000.
ఎంపిక: నాన్-ఐటీఐ కేటగిరీకి పదోతరగతి, ఐటీఐ కేటగిరీకి పదోతరగతి, ఐటీఐలో సాధించిన మార్కుల ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.200 ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు రూ.100).
ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: 28.03.2023.
వెబ్‌సైట్: https://www.yantraindia.co.in/career.php

ప్రభుత్వ ఉద్యోగాలు

బీఎస్ఎఫ్‌లో 1284 ట్రేడ్స్‌మెన్

సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) 1284 కానిస్టేబుల్ (ట్రేడ్స్‌మెన్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. పురుషులు: 1220 2. మహిళలు: 64
విభాగాలు: కోబ్లర్, టైలర్, వాషర్‌మన్, బార్బర్, స్వీపర్, కుక్, వెయిటర్.
అర్హత: మెట్రిక్యులేషన్/ పదో తరగతి/ తత్సమాన ఉత్తీర్ణత.
● కొన్ని ట్రేడుల్లో ఎన్ఎస్‌క్యూఎఫ్ లెవల్ 1 కోర్సు పూర్తి చేయాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య. (ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీ అభ్యర్థులకు 3 ఏళ్లు సడలింపు)
ఎంపిక: రాతపరీక్ష, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ ఆధారంగా.
● అభ్యర్థులకు ట్రేడ్ టెస్ట్ నిర్వహిస్తారు. అందులో అర్హత సాధించాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 27.03.2023.
వెబ్‌సైట్: https://rectt.bsf.gov.in/

దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునేవాళ్లు రాయాల్సిన పరీక్ష నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) యూజీ. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) దీన్ని మే 7న నిర్వహిస్తామని ప్రకటించింది. అధికారిక ప్రకటన మార్చి తొలివారంలో వెలువడుతుంది. పూర్తి సమాచారం https://neet.nta.nic.in/ నుంచి పొందవచ్చు. పరీక్షార్థులు ఈ పరీక్షలో మేటి స్కోరు సాధించి, ప్రసిద్ధ సంస్థల్లో సీటు పొందడానికి ఎలాంటి వ్యూహం అనుసరించాలో తెలుసుకుందాం!

నీట్- 2023

మెరుగైన స్కోరుతో మెరుద్దాం ఇలా!

నీట్ పరీక్షకు అభ్యర్థి కనీస వయసు డిసెంబరు 31కి 17 ఏళ్లుండాలి. ఇంటర్మీడియట్‌లో బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో ఉత్తీర్ణులవ్వాలి లేదా ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్నవారై ఉండాలి. 2020 వరకు నీట్ ప్రశ్నపత్రంలో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒక్కో సబ్జెక్టు నుంచి 45 ప్రశ్నలు వచ్చేవి. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు. మొత్తం 180 ప్రశ్నలు అడిగేవారు. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గించేవారు. 2021, 2022 నీట్ ప్రశ్నపత్రాల్లో కొన్ని మార్పులు చేశారు. గతంలో పరీక్ష వ్యవధి 3 గంటలు ఉండేది. ఇప్పుడు దాన్ని 3 గంటల 20 నిమిషాలకు పెంచారు. ప్రశ్నల సంఖ్య పెరిగింది. ప్రతి సబ్జెక్టునూ సెక్షన్ ఎ, సెక్షన్ బిగా విడదీశారు. సెక్షన్ ఏలో 35, సెక్షన్ బీలో 15 ప్రశ్నలు ఉంటాయి. గతంలో ఉన్నట్లే అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే. ప్రతి ప్రశ్నకు 4 ఆప్షన్లు ఇస్తారు. సెక్షన్ బీలో చాయిస్ ఉంది. 15 ప్రశ్నల్లో పదింటికి సమాధానమిస్తే చాలు. సమాధానాలను ఓఎంఆర్ పత్రంపై గుర్తించాలి. ఈ విభాగంలో చాయిస్ ఉండటం అభ్యర్థులకు ఎంతో సానుకూలం. 15లో తెలిసిన 10కి సమాధానం గుర్తిస్తే సరిపోతుంది కాబట్టి రుణాత్మక మార్కుల ఇబ్బంది చాలా వరకు ఉండకపోవచ్చు. పది కంటే ఎక్కువ ప్రశ్నలకు సమాధానమిచ్చినప్పటికీ.. మొదటి పదింటికి ఇచ్చిన జవాబులనే పరిగణనలోకి తీసుకుంటారు. ఈ సంవత్సరం కూడా 200 ప్రశ్నలు 200 నిమిషాల వ్యవధితో ఉంటాయనే భావించవచ్చు. పరీక్ష గరిష్ఠ మార్కుల్లో మార్పు లేదు. ఎప్పటిలాగే 720కే నీట్ యూజీ ఉంటుంది.

నీట్-2022ను 17.64 లక్షల మంది రాశారు. గత ఐదేళ్ల నుంచి పరీక్ష రాసేవారి సంఖ్య ఏటా పెరుగుతోంది. ఈ ఏడాదీ సుమారు 18 లక్షల మంది రాయవచ్చని అంచనా. తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు మార్చి మొత్తం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, పరీక్షల హడావిడి ఉంటుంది. అందువల్ల ఏప్రిల్ మొత్తం ప్రిపరేషన్‌కు కేటాయించవచ్చు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నప్పుడే సీనియర్ ఇంటర్ బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ప్రాథమిక భావనలపై తగిన పట్టు సాధించాలి. ముఖ్యంగా ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాలను శ్రద్ధగా చదివి, వాటిలోని కీలకాంశాలను అవగాహన చేసుకోవాలి. దీంతో ఏప్రిల్ మొత్తం 12వ తరగతి సిలబస్ పునశ్చరణ చేసుకోవడంతోపాటు 11వ తరగతి పాఠ్యాంశాలను తగిన వ్యవధితో అధ్యయనం చేయడానికి వీలవుతుంది.

ప్రశ్నపత్రాల తీరు- సబ్జెక్టుల ప్రాధాన్యం

ప్రతి సంవత్సరం నీట్ అభ్యర్థుల సంఖ్య, పోటీ పెరుగుతున్నాయి. గతంలో ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉండేది. ఇప్పుడు 13 ప్రాంతీయ భాషల్లో ఇస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల నుంచి తెలుగు మాధ్యమంలో ఈ పరీక్షను రాసే అభ్యర్థుల సంఖ్య చాలా తక్కువే.

నీట్-2022 పరీక్షలో ఫిజిక్స్ కష్టమని చాలామంది విద్యార్థులు భావించారు. కానీ తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు మాత్రం ఈ సబ్జెక్టు తేలిక అనిపించింది. ఫిజిక్స్ ప్రశ్నల్లో ఫార్ములా (సూత్రం) ఆధారంగా సమాధానం గుర్తించేవే ఎక్కువ ఉన్నాయి. కెమిస్ట్రీలో అధిక శాతం ఎన్‌సీఈఆర్‌టీ ఆధారిత ప్రశ్నలే అడిగారు. బయాలజీ తేలికగా ఉన్నట్లు అనిపించింది. దీనిలో జువాలజీ కంటే బోటనీ కష్టతరంగా ఉన్నట్లు భావించారు. బోటనీ ప్రశ్నల నిడివి గతంతో పోలిస్తే అధికంగా ఉండటమే దీనికి కారణం. చాలా ప్రశ్నల్లో స్టేట్‌మెంట్ల రూపంలో సమాచారం ఇవ్వడంతో అభ్యర్థులు అధిక సమయం కేటాయించవలసి వచ్చింది. బయాలజీ ప్రశ్నలన్నీ ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లోని వాక్యాలు, ఇతర అంశాల నుంచే ఇంచుమించు నేరుగా వచ్చాయి. రెండు ప్రశ్నలు మాత్రం ఎన్‌సీఈఆర్‌టీ పరిధి దాటి అడిగారు. ప్రశ్నపత్రం స్థాయిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ 720 మార్కులకు 700, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు తక్కువగా లేరు.

నీట్- 2023 ప్రశ్నపత్రం తేలికగా ఉంటుందా, కష్టంగా ఉంటుందా అనేది కేవలం సాపేక్ష అంశమే. 2022 ప్రశ్నపత్రం స్థాయిని బట్టి దీన్ని అంచనా వేయలేం. ఎన్‌టీఏ ద్వారా గతంలో ఇచ్చిన ప్రశ్నల స్థాయిని గమనిస్తే.. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాలపై పూర్తిగా పట్టు సాధించిన విద్యార్థులు నీట్- 2023లో గరిష్ఠ మార్కులతో మంచి ర్యాంకు సాధించగలరని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రశ్నపత్రంలో 11, 12 తరగతుల/ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అన్ని సబ్జెక్టుల నుంచీ ఇంచుమించు సమాన సంఖ్యలో ప్రశ్నలు వస్తున్నాయి.

ఫిజిక్స్‌లో.. మెకానిక్స్, ఎలక్ట్రిసిటీ అండ్ మ్యాగ్నటిజం, మోడరన్ ఫిజిక్స్, హీట్ అండ్ థర్మోడైనమిక్స్ విభాగాల నుంచి దాదాపు 80 శాతం ప్రశ్నలు వస్తున్నాయి. కెమిస్ట్రీలో ఆర్గానిక్ విభాగం నుంచి దాదాపు 18 ప్రశ్నలు రావచ్చు. ఇంచుమించు ఇదే స్థాయిలో ఇనార్గానిక్, ఫిజికల్ విభాగాల నుంచీ అడగవచ్చు. బయాలజీలో.. బయో మాలిక్యూల్స్, బయోటెక్నాలజీ, ప్లాంట్ ఫిజియాలజీ, హ్యూమన్ ఫిజియాలజీ, ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ విభాగాలు చాలా ముఖ్యమైనవి.

ప్రణాళికతో ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాలు చదవటం, బలహీనంగా ఉన్న అంశాలను మాక్ టెస్టుల సాయంతో గుర్తించటం, పునశ్చరణ ద్వారా ఆ విభాగాల్లో అంతరాలను సరిచేసుకోవటం.. ఇవి చాలా అవసరం. ఈ విధంగా సన్నద్ధతను కొనసాగిస్తే నీట్‌లో మంచి ర్యాంకు సాధించి, పేరున్న వైద్య కళాశాలలో సీటు పొందడం తేలికే!

- కొండముది రవీంద్రకుమార్
శ్రీ చైతన్య విద్యాసంస్థలు

సన్నద్ధత మెలకువలు

- ఏప్రిల్ నెల మొత్తం కనీసం 20 మాదిరి (మాక్) ప్రశ్నపత్రాలు సాధన చేయాలి.
- ప్రతి మాక్ టెస్టులోనూ ఒక్కో సబ్జెక్టుకూ ఎంత సమయాన్ని వెచ్చించాల్సి వస్తోంది, ఎన్ని సరైన సమాధానాలు, ఎన్ని తప్పు సమాధానాలు గుర్తించారో రాసుకోవాలి. ఈ సమాచారం తర్వాత రాసే మాక్ టెస్టును మెరుగ్గా, నేర్పుగా రాయడానికి ఉపయోగపడుతుంది.
- ప్రతి మాక్ టెస్టులోనూ ఏ తరహా పొరపాట్లు చేస్తున్నారో తెలుసుకోవాలి. ఉదాహరణకు 1) ప్రశ్నలోని సమాచారం లేదా డేటా సరిగా గమనించకపోవడం 2) ప్రశ్న చివరిలో ఏ అంశం లేదా ఏ విలువ అడిగారో చూసుకోకపోవడం 3) ప్రశ్నలకు ఇచ్చిన 4 ఆప్షన్లూ సరిగా పట్టించుకోకపోవడం 4) ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లోని ప్రశ్నల కింద ఇచ్చిన ఆప్షన్లలో డెసిమల్ లేదా సంఖ్యాత్మకంగా ఒకే రకంగా అనిపించే సమాధానాల వల్ల సరైన జవాబుని విస్మరించడం 5) కొన్ని సందర్భాల్లో ఇచ్చిన స్టేట్‌మెంట్ల నుంచి సరైన దానికి బదులుగా తప్పుగా ఉన్న స్టేట్‌మెంట్ గుర్తించమని అడిగితే తొందరలో సరైన స్టేట్‌మెంట్‌ని గుర్తించడం.
- కొన్ని సందర్భాల్లో ప్రశ్నకు ఇచ్చిన సమాధానం ఎన్‌సీఈఆర్‌టీలో ఇచ్చిన సమాధానానికి పూర్తి విరుద్ధంగా ఉండవచ్చు. కానీ ఎన్‌సీఈఆర్‌టీలో ఇచ్చిన వివరణనే ఎన్‌టీఏ పరిగణనలోకి తీసుకుంటుంది.
- గ్రాఫ్ ఆధారిత ప్రశ్నల విషయంలోనూ పొరపాట్లకు అవకాశం ఉంది. ముఖ్యంగా ఎక్స్, వై అక్షాలపై ఏ విలువలు గుర్తించారో గమనించాలి. గ్రాఫ్ వాలు, విస్తీర్ణం వంటివాటి ద్వారా జవాబు రాబట్టడం తేలికే. కాకపోతే ఇలాంటప్పుడు ఎక్స్, వై అక్షాలపై గుర్తించిన విలువల యూనిట్లను బాగా గమనించాలి.

> **ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాలపై పూర్తిగా పట్టు సాధిస్తే నీట్- 2023లో గరిష్ఠ మార్కులతో మంచి ర్యాంకు తెచ్చుకోవచ్చు**

ప్రశ్నల స్థాయి

గత రెండేళ్ల నీట్ ప్రశ్నపత్రాల్లో విద్యార్థుల అంచనా ప్రకారం ఒక్కో స్థాయిలో ఉన్న ప్రశ్నల సంఖ్య సబ్జెక్టుల వారీ పట్టికలో గమనించవచ్చు. ఇది విద్యార్థుల సౌలభ్యం కోసమే. దీన్ని బట్టి 2023 పేపర్ స్థాయిని అంచనా వేయరాదు.

సబ్జెక్టు	ప్రశ్నల సంఖ్య					
	తేలిక		మధ్యమం		కష్టం	
	2022	2021	2022	2021	2022	2021
బోటనీ	25	25	20	24	5	1
జువాలజీ	25	21	20	23	5	6
కెమిస్ట్రీ	16	19	25	24	9	7
ఫిజిక్స్	24	15	20	26	6	9

అభ్యర్థులు ఎంతమంది?

రాష్ట్రం	రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారు		పరీక్షకు హాజరైనవారు		అర్హత పొందినవారు	
	2022	2021	2022	2021	2022	2021
ఆంధ్రప్రదేశ్	68,061	62,000	65,305	57,721	40,349	33,841
తెలంగాణ	61,207	54,872	59,296	50,392	35,148	28,093

పట్టికలోని వివరాలు గమనిస్తే తెలుగు రాష్ట్రాల్లో నీట్ రాస్తున్న విద్యార్థుల్లో అవగాహన పెరుగుతోందని అర్థం చేసుకోవచ్చు. ప్రవేశార్హత పొందుతున్న విద్యార్థుల సంఖ్య పెరగడమే దీనికి ప్రత్యక్ష తార్కాణం. దీంతోపాటు ఏటా నీట్‌తో.. ఎయిమ్స్, జిప్‌మర్, ఇతర జాతీయ ప్రముఖ వైద్య కళాశాలల్లో చేరుతోన్న తెలుగు విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

క్రౌండ్‌ఫండింగ్
సంస్థ: ముస్కురహత్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: క్రౌడ్‌ఫండింగ్ సంబంధిత నైపుణ్యాలు, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/b0a4a6

సోషల్‌మీడియా మార్కెటింగ్
సంస్థ: స్టోరియన్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: కాన్వా నైపుణ్యాలు
☛ internshala.com/i/2ac3d8

క్యూఏ టెస్టింగ్
సంస్థ: ఎడ్యుఫండ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: జావాస్క్రిప్ట్, మాన్యువల్ టెస్టింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6ae9f0

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: ఆంధ్రాయిడర్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, ఎక్స్‌డీ, కోరల్ డ్రా నైపుణ్యాలు
☛ internshala.com/i/754816

కంటెంట్ రైటింగ్
సంస్థ: లేటెస్ట్ సిరీస్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: అమెరికన్ ఇంగ్లిష్, బ్లాగింగ్, కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్, వర్డ్‌ప్రెస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b24af7

మార్కెట్ రిసెర్చి
సంస్థ: రూట్ వర్క్‌జ్ లెర్నింగ్
స్టైపెండ్: నెలకు రూ.2,000- 7,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: ఇంగ్లిష్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ వర్డ్, రిసెర్చి, అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c73a19

కంటెంట్ ఎడిటింగ్
సంస్థ: ద ఎవాల్వింగ్ స్టోరీస్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: కంటెంట్ రైటింగ్, సెర్చింజన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/1bb8a1

హైదరాబాద్‌లో

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: ఓఎస్ఓఎస్
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: కంటెంట్ రైటింగ్, సెర్చింజన్ ఆప్టిమైజేషన్ కాన్వా, కంటెంట్ మార్కెటింగ్, కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్, తదితర నైపుణ్యాలు
☛ internshala.com/i/d33cb4

సేల్స్
సంస్థ: రోరోసార్ ఫుడ్‌టెక్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: సేల్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f252af

ఆపరేషన్స్
సంస్థ: బ్లింకిట్ (బ్లింక్ కామర్స్ ప్రై.లి.)
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: 10.03.2023
అర్హతలు: ఆపరేషన్స్ సంబంధిత నైపుణ్యాలు, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/189491

దూరవిద్యలో సాంకేతిక కోర్సులు?

బీఏ (పొలిటిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జాగ్రఫీ) చదివి కేంద్రప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాను. దూరవిద్య ద్వారా టెక్నికల్ కోర్సులను ఏ యూనివర్సిటీలు అందిస్తున్నాయి? - బి. మూర్తి

■ సాంకేతిక (టెక్నికల్) కోర్సులంటే- కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్, మెటలర్జీ, ఇన్‌స్ట్రుమెంటేషన్, బయో మెడికల్, కెమికల్, ఏరోనాటికల్, ఆప్టోమెట్రీ, మెడికల్ టెక్నాలజీ లాంటివి. ఒకవేళ మీ ఉద్దేశం ఇంజినీరింగ్ కోర్సులయితే మాత్రం మనదేశంలో ఏ యూనివర్సిటీ కూడా బీటెక్/ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సును దూరవిద్యలో అందించటం లేదు. ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ ఇంజినీరింగ్‌కు సంబంధించిన సర్టిఫికెట్/ డిప్లొమా/ పీజీ డిప్లొమా కోర్సులు మాత్రం చాలా యూనివర్సిటీల్లో అందుబాటులో ఉన్నాయి. కానీ వాటిలో చేరాలంటే ఇంటర్/ డిగ్రీలో మ్యాథ్స్/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ ఇంజినీరింగ్ చదివివుండాలి. మీరు కంప్యూటర్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ / డేటా సైన్స్ సంబంధిత సర్టిఫికెట్/ డిప్లొమా/పీజీ డిప్లొమా కోర్సులు చేయాలనుకుంటే మాత్రం ప్రభుత్వ/ఓపెన్/ ప్రైవేటు యూనివర్సిటీలు కంప్యూటర్ అప్లికేషన్స్/ డేటా సైన్స్‌లాంటి కోర్సుల్ని దూరవిద్య/ ఆన్‌లైన్‌లో అందిస్తున్నాయి.

- ప్రొ. వెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

వెల్త్ మేనేజ్ చేస్తారా?

డబ్బు అందరి జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం. దీన్ని ఎలా నిర్వహించాలో తెలిసినవాడు రాజవుతాడు! తప్పులు చేస్తే... పాతాళానికి పడిపోతాడు. అందుకే సంపదను సరైన రీతిలో నిర్వహించడం చాలా అవసరం. అయితే అందరికీ ఆ నైపుణ్యం ఉండదు కదా! అందుకే 'వెల్త్ మేనేజ్‌మెంట్' సేవలు అందించే నిపుణులకు ప్రస్తుతం గిరాకీ పెరుగుతోంది!

వెల్త్ మేనేజ్‌మెంట్ అనేది అనేక సేవల సమాహారం. ఇందులో ఫైనాన్షియల్ అడ్వైజరీ సర్వీసెస్, అకౌంటింగ్ అండ్ టాక్స్ ప్లానింగ్, ఎస్టేట్ ప్లానింగ్, విల్ డ్రాఫ్టింగ్ వంటి ఎన్నో పనులు కలిసుంటాయి. బ్యాంకింగ్, ఆర్థిక రంగంలో ఆసక్తి, నైపుణ్యం, అనుభవం ఉన్నవారు సర్టిఫైడ్ వెల్త్ మేనేజర్లుగా రాణించవచ్చు. వీరినే ఫైనాన్షియల్ ప్లానర్స్ అని కూడా అంటారు.

▼ వెల్త్ మేనేజ్‌మెంట్ రంగం మన దేశంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది. సంపద సృష్టికి మార్గాలు, ఆర్థిక అవగాహన పెరుగుతుండటంతో ఈ సేవలను పొందగోరే వారి సంఖ్యా పెరుగుతోంది. ఇటువంటి సంస్థల్లో ఉద్యోగాలు చేసేందుకు అర్హులైన యువత సంఖ్య తక్కువగా ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అందువల్ల పోటీ తక్కువ ఉంది, జీతాలు కూడా ఇతర రంగాలతో పోలిస్తే అధికంగా ఉంటున్నాయి. అయితే కంపెనీలు అభ్యర్థుల నైపుణ్యాల విషయంలో మాత్రం రాజీ పడటం లేదు. డబ్బుతో వ్యవహారం కాబట్టి అన్నివిధాలా సమర్థులైన వారినే అత్యధిక వేతనాలతో తమ సంస్థల్లోకి ఆహ్వానిస్తున్నాయి. ఇప్పటికే దేశంలో ప్రసిద్ధ ఆర్థిక సంస్థలు, బ్యాంకులు వెల్త్ మేనేజ్‌మెంట్ రంగంలోకి ప్రవేశిస్తున్నాయి.

▼ వెల్త్ మేనేజర్ క్లైంట్ ఆర్థిక వ్యవహారాలపై పూర్తి అవగాహన తెచ్చుకుని లాభదాయకమైన పద్ధతుల్లో డబ్బును పెట్టుబడి పెట్టడం, సురక్షిత మార్గాల్లో ఉంచడం వంటి పనులు పెట్టాల